# ప్రచురణార్థం

ఇళ్ల నుండి వసూలు చేసే చెత్తపన్ను రద్దు చేస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసిన ప్రకటనను వార్వా నివాస్ ఆహ్వానిస్తున్నాము.

2021 లో ప్రతి ఇంటికీ నెలకు రు.120/- లు చెత్త సేకరణ ఛార్జీలు గత ప్రభుత్వం విధించింది. ఈ ఛార్జీలను ప్రతి ఏడాది 15% పెంచే ప్రతిపాదన కూడా చేసింది. ఆస్తిపన్నులో చెత్తపన్ను కలిసి వున్నదని, అదనంగా చెత్త సేకరణ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని, ఈ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ వార్వా నివాస్ పెద్ద ఉద్యమం నిర్వహించాము. అనేక సభలు, సమావేశాలు నిర్వహించి, వేలాది కరపత్రాలు పంచి, వెబ్సైట్ లు, whatsapp, సోషల్ మీడియా లలో ప్రచారం చేసి, ప్రజలను చైతన్య పరిచాము. మేయర్ గారికి, కార్పొరేటర్లకు, మంత్రులకు, ప్రభుత్వానికి ఎన్నో విన్నపాలు సమర్పించాము. ప్రజలు కూడా చెత్త పన్ను ను తీవ్రంగా వ్యతిరేకించారు. నగర ప్రజలను కూడగట్టి GVMC వద్ద, నగరంలోని జోన్లలోనూ, వార్డులలోనూ ధర్నాలు నిర్వహించాము. ఈ పోరాటం ఫలితంగా అనేక వార్డుల్లో ప్రజలు చెత్త పన్ను చెల్లించకుండ తీవ్రంగా ప్రతిఘటించారు. చెత్తపన్ను వసూలు చేయడం మున్సిపల్ సిబ్బందికి అసాధ్యమయింది. ఇతర పట్టణాలలో కూడా అనేక సంఘాలు చెత్తపన్ను వ్యతిరేకించారు. చెత్తపన్ను ను ప్రజలు ముక్తకంఠం తో వ్యతిరేకిస్తున్నందున ఈ సమస్యకు ఎన్నికలలో ప్రాధాన్యత పెరిగింది. చెత్తపన్ను రద్దు చేస్తానని చంద్రబాబు గారు హామీ ఇవ్వడం, ఇప్పుడు రద్దు చేయడం జరిగినది. ఇది పోరాటాల ద్వారా ప్రజలు సాధించిన విజయం. ఇచ్చిన హామీని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అన్యాయమయిన బాదుడు పయిన పోరాడి తిప్పి కొట్టిన ప్రజానీకానికి జేజేలు.

వాణిజ్య సంస్థలకు కూడా చెత్తపన్ను రద్దు చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.



ప్రజాశక్తి

# చెత్త పన్ను రద్దుపై హర్షం

## -వాణిజ్య సంస్థలకు కూడా రద్దు చేయాలి
## -వార్వా నివాస్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-యంత్రాంగం

**విశాఖ కలెక్టరేట్:** ఇళ్ల నుండి వసూలు చేసే చెత్తపన్ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనను వార్వా, నివాస్ ఆహ్వానిస్తుందని వార్వా ప్రధాన కార్యదర్శి బి.బి గణేష్,నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2021లో ప్రతి ఇంటికి నెలకు రు.120 చెత్త సేకరణ ఛార్జీలు గత ప్రభుత్వం విధించిందన్నారు. ఈ ఛార్జీలను ప్రతి ఏడాది 15 శాతం పెంచే ప్రతిపాదన కూడా చేసిందన్నారు. ఆస్తిపన్నులో చెత్తపన్ను కలిసి వున్నదని, అదనంగా చెత్త సేకరణ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని, ఈ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ వార్వా,నివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం నిర్వహించామన్నారు. అనేక సభలు, సమావేశాలు నిర్వహించి వాట్సాప్, సోషల్ మీడియాలలో ప్రచారం చేసి, ప్రజలను చైతన్య పరిచామన్నారు. మేయర్, కార్పొరేటర్లకు, మంత్రులకు, ప్రభుత్వానికి ఎన్నో విన్నపాలు సమర్పించామని తెలిపారు. ప్రజలు కూడా చెత్త పన్ను ను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఈ పోరాటం ఫలితంగా అనేక వార్డుల్లో ప్రజలు చెత్త పన్ను చెల్లించకుండా తీవ్రంగా ప్రతిఘటించారన్నారు. చెత్తపన్నును ప్రజలు ముక్తకంఠం తో వ్యతిరేకిస్తున్నందున ఈ సమస్యకు ఎన్నికలలో ప్రాధాన్యత పెరిగిందని, రద్దు చేస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడం, చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వాణిజ్య సంస్థలకు కూడా చెత్తపన్ను రద్దు చేయాలని ముఖ్యమంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

**లీగల్ :** చెత్తపై పన్నును ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దుచేయడంపై టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభన్ బాబు, విశాఖపట్నం అధ్యక్షులు బత్తి రాజశేఖర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందనిని పేర్కొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

31.12*km/kg
BOOK NO

ON

వెలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు మానసిక రోగి

**అక్కయ్యపాలెం, అక్టోబరు 3:** ఏయూటీడీ నిరాశ్రయుల వసతిగృహంలో ఆశ్రయం పొందుతున్న బిశ్వజిత్ (50)ను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బంకుర జిల్లాలోని మదన్ మోహన్‌పూర్ గ్రామంలోని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. అతని మానసిక పరిస్థితి బాగులేకపోవడంతో ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించడంతో కోలుకున్నాడని, దీంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు. అయన సోదరుడు బాంగీస బదన్ కుటుంబ సభ్యులతో రావడంతో వారికి బిశ్వజిత్‌ను అప్పగించినట్లు చెప్పారు.

## చెత్తపన్ను రద్దుపై వార్వా, నివాస్ హర్షం

**అక్కయ్యపాలెం:** చెత్త పన్ను రద్దు నిర్ణయంపై విశాఖపట్నం అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వార్వా), గ్రేటర్ విశాఖ రెసిడెంట్ కాలనీ అసోసియేషన్ ఫెడరేషన్ (నివాస్) ప్రతిని ధులు హర్షం వ్యక్తం చేశారు. 2021లో ప్రతి ఇంటికి నెలకు రూ.120 వంతున చెత్త సేకరణ చార్జీలు గత ప్రభుత్వం విధించిందని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం దీన్ని రద్దు చేయడం ఆనందంగా ఉందన్నారు.

**కంచరపాలెం:** చెత్త పన్నును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై ఇంటక్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విధించిన చెత్తపన్నుపై ప్రజల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చింది .కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పన్నును రద్దు చేస్తూ జీవోను విడుదల చేయడంతో ఇంటక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేరపు రెడ్డి కొండబాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో చిన్న వర్తకులు, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.